క్లుప్తంగా

జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు విజయదుర్గ ఎంపిక



పెదపూడి: ఇటీవల పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన జి.మామిడాడకు చెందిన బి.విజయదుర్గ జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు స్థానిక బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్‌వీ కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. విజయదుర్గ ప్రస్తుతం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం బీటెక్ చదువుతోందన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ పంజాబ్ రాష్ట్రంలోని లూధియానాలో జరిగే 73వ జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సీనియర్స్ విభాగంలో జరిగే పోటీల్లో పాల్గొంటుందన్నారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.గౌరీశంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఆమె అభినందనలు తెలియజేశారు.

వచ్చే నెల 2 నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు



త్యాగరాజ ఆరాధనోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కళాసమితి సభ్యులు

అనపర్తి: వచ్చే నెల 2 నుంచి 25వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక శారదా సంగీత కళా సమితి ప్రతినిధులు తెలిపారు. ఆరాధనోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని సమితి సభ్యులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు తమలంపూడి చినఆదిరెడ్డి మాట్లాడుతూ స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, కార్యదర్శి కొవ్వూరి రఘునాథరెడ్డి, కోశాధికారి నల్లమిల్లి వెంకటమునీశ్వరరెడ్డి, సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, మార్ని శ్రీకృష్ణ ఫణీంద్ర, సత్తి రామారెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ అవగాహన కార్యక్రమం

రంగంపేట: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన బాపట్ల వ్యవసాయ కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని వడిశలేరులో గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వడిశలేరులో ఉన్న వనరులు, వివిధ పంటల నమూనా, పశువుల జాబితా తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనికి సంబంధించిన పటాన్ని గ్రామంలో చిత్రీకరించారు. కార్యక్రమంలో డాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ అచ్యుతరాజు, డాక్టర్ నంద కిషోర్, స్థానిక వ్యవసాయ సిబ్బంది, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభం

గోకవరం: డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోకవరంలో మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని గురువారం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీలు సుంకర నాగేశ్వరరావు, సుంకర వీరాస్వామి ప్రారంభించారు. ప్రస్తుతం రెండో బ్యాచ్ మగ్గం వర్క్ శిక్షణను ప్రారంభించామని, ఈ బ్యాచ్‌లో సుమారు 50 మంది మహిళలకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణలో పాల్గొన్న మహిళలకు మగ్గం మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి రాధాకృష్ణ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

భోజనం వితరణ

సీతానగరం: చినకొండేపూడిలోని షిర్డీ సాయిబాబా వసతి మందిరం ఆధ్వర్యంలో గురువారం దాతల సహకారంతో పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. పల్లేటి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు సుమారు 150 మంది నిరుపేదల ఇళ్లకు నేరుగా వెళ్లి భోజనం అందించారు. సమితి సభ్యులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పదార్థాల తయారీపై శిక్షణ

సీతానగరం: ఉండేశ్వరపురం మల్లంపాటి సీతారామయ్య ఉద్యాన పంటల ప్రదర్శన క్షేత్రంలో గురువారం చిరుధాన్యాలతో ఆహార పదార్థా తయారీపై శిక్షణ, ప్రదర్శన నిర్వహించారు. షెడ్యూల్ తెగల ఉప ప్రణాళికలో భాగంగా కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కేవీకే ఐసీఏఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్) హెడ్ డాక్టర్ వీఆర్‌జీఆర్ నాయుడు, ఎస్ఎంఎస్ (హార్టీ) జేవీఆర్ సత్యవాణి, ఏపీసీఎన్ఎఫ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ షేక్ మహమ్మద్ వలీ, మిర్తిపాడు ఎంపీటీసీ మాకిరెడ్డి దేవి, మల్లంపాటి సీతారామయ్య, పీపీసీఎన్ఎఫ్ రామకృష్ణ, వరలక్ష్మి, హరీష, రమేష్, కేవీకే అధికారులు టి.విజయవర్ధన్, ప్రభాత్ నాయుడు పాల్గొన్నారు. సీతానగరం, గోకవరం, కోరుకొండ మండలాల నుంచి 70 మంది గ్రామీణ మహిళలు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ మహిళా రైతులు చిరుధాన్యాల ఆవశ్యకత – ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. 2023 ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా గుర్తించడం హర్షదాయకమన్నారు. మైదా, పంచదార, బొంబాయి రవ్వ మొదలైన పదార్థాలు వాడకుండా బిస్కెట్లు, కేకులు, మురుకులు, చేగోడీలు, దోశ పిండి మిశ్రమాల తయారీపై అవగాహన కల్పించారు.

రబీ పనులకు సర్వం సిద్ధం

- నారుమడుల తయారీలో అన్నదాత బిజీబిజీ
- 57,442 ఎకరాల్లో రబీ సాగుకు ఏర్పాట్లు



పెదపూడిలో పొలంలో ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న రైతు

పెదపూడి: ఖరీఫ్ పనులు దాదాపు పూర్తి కావడంతో అన్నదాత రబీ పనులకు సన్నద్ధమవుతున్నాడు. ఈ ఖరీఫ్ సీజన్‌లో వరి పంట ఆశాజనకంగా ఉంది. ఎకరాకు 36 నుంచి 38 బస్తాల వరకూ దిగుబడి వచ్చింది. ఈ నేపథ్యంలో ముందుగా వరి కోతలు కోసిన పొలాల్లో రైతులు నారుమడుల తయారీలో బిజీబిజీగా గడుపుతున్నారు. బోర్ల వద్ద, కాలువల సమీపంలో పొలాలకు నీటిని మళ్లించి ట్రాక్టర్లతో దమ్ములు చేస్తున్నారు. కొందరు మెరక పొలాల రైతులు యంత్రాలతో సాగు చేసేందుకు ట్రేలలో వరి నారుమడులు పోస్తున్నారు.

రబీ సాగుకు వరిలో రకాలు

అనపర్తి, రాజానగరం నియోజకవర్గాల్లో మొత్తంగా ఏడు మండలాల్లో కలిపి 57,442 ఎకరాల్లో రబీలో సీజన్‌లో రైతులు వరి సాగు చేస్తున్నారు. అనపర్తిలో 12,000 ఎకరాలు, పెదపూడిలో 18,000, రంగంపేటలో 2,000, బిక్కవోలులో 13,000, కోరుకొండలో 2,465 ఎకరాలు, సీతానగరంలో 1,917 ఎకరాలు, రాజానగరంలో 8,060 ఎకరాల్లో రబీలో వరి సాగు చేయనున్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. రబీ సీజన్‌లో ఎంటీయూ 1121, ఎంటీయూ 1156, ఎంటీయూ 1153 రకాలను సుమారు 80 శాతం రైతులు సాగు చేయనున్నారు. మిగిలిన 20 శాతంలో విత్తనాల నిమిత్తం స్వర్ణ రకం సాగు చేయనున్నారు.

అందుబాటులో విత్తనాలు

కొందరు రైతులు నేరుగా విత్తనాలు సాగు చేసుకుని నిల్వ చేసుకుంటున్నారు. వారి వద్ద నుంచి మిగిలిన రైతులు కొనుగోలు చేస్తున్నారు. వీటితో పాటు మార్కెట్‌లోని లైసెన్స్ దుకాణాల వద్ద విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని రైతులు కొనుగోలు చేసి నారుమడులు పోసే పనిలో నిమగ్నమయ్యారు. 30 కిలోల ప్యాకెట్ ధర రూ.950 నుంచి రూ.1,050 ధర పలుకుతుంది. దుకాణాల వద్ద విత్తనాలను కొనుగోలు చేసే రైతులు బిల్లులను సంచులను పంటకాలం పూర్తయ్యే వరకూ జాగ్రత్త పెట్టుకోవడం మంచిది. కాకినాడలోని ఏపీ సీడ్స్‌లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.

విత్తన శుద్ధి తప్పనిసరి

నారుమడులు తయారు చేసుకునే రైతులు ఆయా విత్తనాలను తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి. విత్తన శుద్ధి రెండు రకాలుగా చేస్తారు. ఒకటి పొడి విత్తన శుద్ధి, రెండు తడి విత్తన శుద్ధి.. పొడి విత్తన శుద్ధిలో కేజీ విత్తనానికి 8–10 గ్రాముల సుడోమోనాస్ ఫ్లోరోసెన్స్ మందును కలిపి తయారు చేసుకోవాలి. తడి విత్తన శుద్ధికి ఒక లీటర్ నీటికి 8–10 గ్రాముల సుడోమోనాస్ లేదా ఒక కేజీ విత్తనానికి మూడు గ్రాముల కార్బండజిమ్ కలిపి తయారు చేసుకోవాలి. దీని వల్ల నారుమడిలో అగ్గి తెగులు రాకుండా నివారించవచ్చు.

> **సరైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి**
>
> 
>
> రైతులు ఆరోగ్యవంతమైన, కేళీలు లేని, 80 శాతం కంటే ఎక్కువ మొలక శాతం కలిగిన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి. లైసెన్స్ పొందిన షాపుల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసుకోవాలి. కాకినాడలోని ఏపీ సీడ్స్‌లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే మండలంలోని 20 రైతు భరోసా కేంద్రాల్లో త్వరలోనే విత్తనాలు అందుబాటులోకి వస్తాయి.
>
> – టీవీఆర్ మణిదీప్, మండల వ్యవసాయ శాఖ అధికారి, పెదపూడి

జగన్ పాలనలో అర్హులందరికీ పథకాలు



ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నాయకులు

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- సింగవరంలో గడప గడపకూ..



సింగవరం నాగరత్నం కాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. సింగవరం పంచాయతీ పరిధిలోని నాగరత్నం కాలనీలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సంబంధిత అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నాలుగున్నరేళ్లలో వారు పొందిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. సింగవరంలో గడిచిన నాలుగేళ్లలో రూ 3.59 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నాడు– నేడులో భాగంగా రూ 28.78 లక్షలతో గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలను ఆధునీకరిస్తున్నామని, జలజీవన్ మిషన్‌లో భాగంగా గ్రామంలో రూ.67 లక్షలతో రెండు ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. అవసరమైన చోట డ్రైనేజీల నిర్మాణానికి అన్ని చర్యలూ తీసుకున్నామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం జగన్‌కు మళ్లీ సీఎంగా అవకాశం ఇవ్వాలని కోరారు.

వైఎస్సార్ సీపీలో జనసేన నాయకుల చేరిక

సింగవరం నాగరత్నం కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకుడు మట్ట శ్రీనివాసరావు సమక్షంలో సుమారు 20 మంది జనసేన పార్టీ నాయకులు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారిని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సాదరంగా ఆహ్వానించారు. జగనన్న పాలనకు ఆకర్షితులై అనేక మంది వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. అలాగే సింగవరం నాగరత్నం కాలనీలో గురువారం రాత్రి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పల్లెనిద్ర చేశారు. శుక్రవారం రెండోరోజు గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ చల్లమళ్ల వెంకటలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో కన్వీనర్ కరుటూరి శ్రీహరి బాబు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, మండల ఆర్బీకే చైర్మన్ వలవల వెంకట్రాజు, సర్పంచుల సంఘ మండల అధ్యక్షుడుద్య కోండ్రపు ముత్యాలు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దాల కొండలరావు, పార్టీ నాయకులు చల్లమల్ల సుజీరాజు, చిర్ల పోశియ్య, ద్వారంపూడి రామకృష్ణ, అంబటి రమణ పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి



కోటపాడులో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- కోటపాడులో టీడీపీ, జనసేనల నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు

రంగంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టించారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కోటపాడులో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన ముత్యం వెంకట సురేంద్ర, గంధం పెద్దకాపు, కసుమర్తి స్వామి, కసుమర్తి సత్యనారాయణ, పబ్బినీడి సాయి, సుంకర బంగార్రాజు, సుంకర రాజు, ఆరుమిల్లి చంద్రరావు, గవరసాని బుజ్జి, వీరబాబు, రామకుర్తి పుల్లయ్య, సుంకర నాగేశ్వరరావు, కురుకూరి వెంకటేష్, కురుకూరి శ్రీను, బత్తిన సత్యచక్రం తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, చేయూత, చేదోడు, ఆసరా, వాహనమిత్ర, రైతు భరోసా, కాపునేస్తం వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టి అర్హులందరికీ అందించారన్నారు.

ఎన్నికలు సమీపిస్తుండటంతో టీడీపీ నాయకులు ఇప్పుడు అమలు సాధ్యం కాని హామీలిస్తున్నారని, ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులమై వైఎస్సార్ సీపీలో చేరామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, మండల పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ గవరసాని లక్ష్మీదుర్గ, ఎంపీటీసీ సుంకర అప్పారావు, పార్టీ కన్వీనర్ గవరసాని వెంకటరమణ పాల్గొన్నారు.

వైభవంగా గాయత్రీ హోమం, అన్నసమారాధన



సాయిబాబాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రాజా



గాయత్రీ హోమంలో పాల్గొన్న భక్తులు

రాజానగరం: కార్తిక మాసం సందర్భంగా రాజానగరం షిరిడీ సాయిబాబా ఆలయం వద్ద గురువారం నిర్వహించిన గాయత్రీ హోమం, కార్తిక అన్నసమారాధనలు వైభవంగా జరిగాయి. రామానందస్వామి శిష్యపరివారం ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో 11 యజ్ఞకుండీలను ఏర్పాటు చేసి, 44 జంటలతో గాయత్రీ హోమం జరిపారు. వేకువజామున ఇచ్చిన కాకడ హారతి అనంతరం వినాయకుడు, దత్తాత్రేయుడు, సరస్వతీమాత విగ్రహాలతో పాటు సాయిబాబా మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా హోమం కార్యక్రమాన్ని, సాయిబాబాను దర్శించుకుని, పూజలు చేశారు.రాజానగరం, రంగంపేట, గండేపల్లి, కోరుకొండ, సీతానగరం, రాజమహేంద్రవరం మండలాల నుండి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆలయం పక్కనే మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జరుగుతున్న కార్తిక అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే రాజా సందర్శించారు. అక్కడ సేవలందిస్తున్న గాయత్రీ, దివ్య, గైట్ కళాశాలల విద్యార్థులను అభినందించారు.

మకర తోరణం బహూకరణ

రాజానగరంలోని సాయిబాబాకు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దూలం పెద్ద రూ.1.20 లక్షలతో తయారు చేసిన మకర తోరణం, కిరీటం, గొడుగులను గురువారం బహూకరించారు. అలాగే గ్రామానికి చెందిన రైతు నీలపాల సుబ్రహ్మణ్యం కూడా సొంత వ్యయంతో, తనలోని సృజనాత్మక భావాలతో పత్రాలు, బెంగళూరు పుష్పాలతో చేసిన అలంకరణ ఆకట్టుకుంది. మకర తోరణం ఇచ్చిన దాతను, అలంకరణ చేసిన రైతును ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆలయ కమిటీ తరపున సత్కరించి, అభినందించారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- జి.దొంతమూరులో గడప గడపకూ మన ప్రభుత్వం



జి.దొంతమూరులో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

రంగంపేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అర్హులందరికీ ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని జి.దొంతమూరులో గురువారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యేకు హారతులు పట్టి స్వాగతం పలికారు. జగనన్న చేసిన మేలు మరువలేమని, ఎన్నికల్లో ఓటుతో జగనన్న రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో టీడీపీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు అందించేవారని తెలిపారు. జగనన్న అధికారంలోకి వచ్చాక కుల, మత, రాజకీయాలు చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, ఎంపీటీసీ గోలి వెంకటకృష్ణ, పార్టీ కన్వీనర్ చెక్కపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



కరకుదురులో సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



కొమరిపాలెంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జ్యోతిర్మయి



నల్లమిల్లి సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

పెదపూడి: ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని ఎంపీపీ కేతా తులసి అన్నారు. కరకుదురులో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తులసి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే భావితరాలకు బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వుండ్రు చంద్రకళ, వైస్ ఎంపీపీ కరెడ్ల వెంకన్నబాబు, ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి, హితకారిణి సమాజం డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కర్రి శ్రీవెంకటరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, సచివాలయం కార్యదర్శి బి.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రంగంపేట: గ్రామ స్వరాజ్యం వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని జెడ్పీటీసీ పేపకాయల రాంబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నల్లమిల్లి సచివాలయం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లా పద్మ, మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు, జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, వైస్ ఎంపీపీ మట్టా శ్రీను, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు మేడిశెట్టి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయమని ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి అన్నారు. గురువారం మండలంలోని కొమరిపాలెంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రొంగల పద్మావతి, సర్పంచ్ వాసంశెట్టి రవికుమార్, ఉపసర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ రొంగల అప్పాజీ, బొడ్డు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

అనపర్తి: రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మహేంద్రవాడ గ్రామ సచివాలయం–2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లిడి గంగరాజు, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ తేతలి వెంకటరెడ్డి, పంచాయితీ వార్డు సభ్యుడు బుజ్జి, ధర్మారెడ్డి, ఈఓపీఆర్డీ పద్మజ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

సీతానగరం: దూళ్ల దుర్గాప్రసాద్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. ఇటీవల ముగ్గళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజంపేటకు చెందిన దుర్గాప్రసాద్ మృతి చెందారు. ఈ నేపథ్యంలో గురువారం బాధిత కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి రాజా పరామర్శించారు. ఆ కుటుంబబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ –2 సత్యం మదన్‌బాబు, పార్టీ మండల కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, ఇనుగంటివారిపేట సర్పంచ్ సత్యం రాంపండు, పార్టీ నాయకులు కవల కృష్ణమూర్తి, రాచూరి గోవింద్, అంబటి రాజు, బల్లిన ఏసు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాజానగరం



మహిళతో మాట్లాడుతున్న జక్కంపూడి గణేష్

రాజానగరం: నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రాజానగరం అభివృద్ధి పథంలో దూసుకువెళుతోందని వైఎస్సార్‌సీపీ ఉభయ గోదావరి జిల్లాల యువజన విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ అన్నారు. రాజానగరంలో గురువారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో రూ. 14.38 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ఉపయోగపడుతున్నాయి, ఏ మేరకు అందుకున్నారనే విషయాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో కోతుల బెడదపై స్థానికులు చేసిన విన్నపాలను పరిగణనలోకి తీసుకుని, అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, సర్పంచ్ కుందేటి ప్రసాద్, ఉపసర్పంచ్ కొల్లి వీర్రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కార్తిక వన సమారాధనలు



ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి దంపతులు

అనపర్తి: గురువారం స్థానిక జీబీఆర్ కళాశాల ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఓంశక్తి సత్సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తిక వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనపర్తి, పరిసర గ్రామాల నుంచి విచ్చేసిన సుమారు 12 వేల మంది ఈ వనసమారాధనలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ తేతలి సత్యనారాయణరెడ్డి దంపతులు, వర్తక సంఘం అధ్యక్షుడు సత్తి వెంకటరామారెడ్డి, కర్నాటక త్రినాథరెడ్డి, తేతలి నారాయణరెడ్డి, డాక్టర్ కర్రి సునీల్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కర్రి ధర్మారెడ్డి, సత్సంగం గౌరవాధ్యక్షుడు కర్రి మిలట్రీరెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి పాల్గొన్నారు.

గోకవరం: స్థానిక సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గాజింగం సత్తిబాబు ఆధ్వర్యంలో గురువారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. రంపయర్రంపాలెం వెళ్లే మార్గంలోని మామిడితోటలో ఉసిరిచెట్టుకు సత్తిబాబు, వల్లీదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ వనసమారాధన నిర్వహించగా స్థానిక, చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

సీతానగరం: మండలంలోని వంగలపూడి – రామచంద్రపురం మధ్యలో గల మామిడితోటలో వాసవీ ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు పజ్జూరి నాగేశ్వరావు, కార్యదర్శి కంచెర్ల గోవిందరావు, కోశాధికారి గమిడి వెంకటేశ్వరరావు, వోలేటి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత సత్యనారాయణ స్వామి వ్రతం, కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం సంఘీయులు ఆటపాటలతో సందడిగా గడిపారు.

రామవరంలో వికసిత్ భారత్

అనపర్తి: మండలంలోని రామవరంలో కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గిరడా గంగాభవాని అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఉజ్వల పథకంలో మంజూరైన గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బీజేపీ కన్వీనర్ రాజు, ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

బాబాకు క్షీరాభిషేకం

మధురపూడి: కోరుకొండ మండలం బూరుగుపూడిలోని ఆలయంలో సాయిబాబాకు గురువారం 108 లీటర్ల పాలతో అభిషేకం చేశారు. జరిగింది. మూతిన రామకృష్ణ కుటుంబ సభ్యులు అన్నసమారాధన నిర్వహించారు.

కార్తిక దీపోత్సవం

రాజానగరం: కార్తిక మాసం సందర్భంగా రాజానగరంలోని షిరిడీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం సాయంత్రం భక్తులు దీపోత్సవం నిర్వహించారు. ఓంకారం, స్వస్తిక్, శివలింగం, త్రిశూలం ఆకారాలలో దీపాలను వెలిగించారు.